VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 20 శుక్రవారం2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 149




అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు

ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి

అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ విపక్షాల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

సభలో రచ్చ రాష్ట్ర అప్పులపై చర్చ సందర్భంగా గురువారం శాసనసభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఎజెండాలో.. ప్రభుత్వ బిల్లుల ఆమోదం, చర్చ ఉంటుందని అనుకుంటే అకస్మాత్తుగా అప్పులపై చర్చ ఎలా ప్రారంభిస్తారని...

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

**హైదరాబాద్:** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రిడెట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు.

**అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి**

**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



## ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్:** నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాళీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి



వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్







**సహజీవనం తప్పుడు విధానం : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్:** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు,

మిగతా 2లో



## భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు




భద్రతా బలగాలు,

ఉగ్రవాదుల మధ్య కాల్పులు

ఐదుగురు టెర్రరిస్టులు హతం

## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం




పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు

తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు

ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు

తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

## చట్టాల పరిరక్షణకే సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: చట్టాలు ఉన్నది చెట్లను కాపాడటానికే కానీ, వాటిని నరికివేయడానికి కాదని సుప్రీంకోర్టు బుధవారం చెప్పింది. అనధికారిక చెట్ల నరికివేత, ఢిల్లీ చెట్ల పరిరక్షణ చట్టం, ఇతర చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. పర్యావరణవేత్త ఎంసీ మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నేపథ్యంలో ఈ విచారణ జరిగింది. చెట్ల సంఖ్యను లెక్కగట్టి, వాటిని పరిరక్షించేందుకు చేపట్టవలసిన చర్యలపై దృష్టి సారిస్తామని ధర్మాసనం తెలిపింది. విచక్షణ లేకుండా చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తామని చెప్పింది. దీనికోసం ఓ నిబంధనావళిని రూపొందిస్తామని తెలిపింది. తదుపరి విచారణ నేడు కొనసాగుతుంది.






## మాజీ సిఎస్ సోమేశ్ పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

పిలిచిన వెంటనే రాకపోవడంపై చైర్మన్ ఆగ్రహం

కాళేశ్వరంపై సోమేశ్, స్మితలకు ప్రశ్నల వర్షం

ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత

# అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం,



పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న
అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.. 45 ఇంజనీరింగ్ పనులు 33,137 కోట్లతో పూర్తి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.. గ్రామకంఠ భూముల సర్వే, రికార్డింగ్ లో 48,899 సబ్ డివిజన్ చేయడానికి అర్జీలు వచ్చాయి.. వాటికి ఫీజు రాయితీ ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నా యన.. వరదల్లో ముంపుకు గురైనవారి రుణాలపై యూజర్ ఛార్జీలు ఎత్తివేయడానికి, రుణాలు రీషెడ్యూల్ చేయడానికి మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. మార్క్ ఫెడ్ కు 1000 కోట్ల అదనపు రుణాన్ని పొందేందుకు ఆమోదం లభించింది.. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు రీటెండరింగ్ కు కేబినెట్ ఆమోదించింది.. హంద్రీనీవా కింద పుంగనూరు బ్రాంచి కెనాల్ కు పాత రేట్ల ప్రకారమే చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఔ÷ఖఅ జాయింట్ వెంచర్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. 1.06 లక్షల ఉపాధి అవకాశాలు ఈ జాయింట్ వెంచర్ ద్వారా వస్తాయన్నారు.. మరోవైపు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించనున్నాం.. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీల్లో ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు మంత్రి పార్థసారథి.. ఈ పథకాన్ని పునరుద్ధరించడం వల్ల 1.4 లక్షల మంది విద్యార్థులు ఉపయోగపడుతుందన్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లకు పుస్తకాల సరఫరాకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. ప్రభుత్వ కాలేజీలలో సైతం జేఈఈ వంటి పరీక్షలకు కావాల్సి ఏర్పాటు చేస్తాం అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కేబినేట్లో ప్రధానంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. హడ్కో ద్వారా రూ.11వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. జర్మనీకి చెందిన కేఎఫ్డబ్ల్యూ ద్వారా రూ.5వేల కోట్ల రుణానికి ఆమోదం అభించింది. 45 పనులకు రూ.33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్డీఏకు
అనుమతి ఇచ్చారు. బుడమేరు, పది జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్కు ఆమోదం ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కోసం మార్క్ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం ఇచ్చారు. పోలవరం ఎడమ కాల్వ రీటెండర్కు అనుమతి ఇచ్చారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం తెలిపింది. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆమోదం. 1.41 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతుందని మంత్రి పార్థసారథి వివరించారు.

## మాజీ సిఎస్ సోమేశ్ పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

హైదరాబాద్: మాజీ సీఎస్ సోమేష్ కుమార్పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ చైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ చైర్మన్.... ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో సూటిగా సమాధానం చెప్పకపోవడంతో మాజీ సీఎస్పై కమిషన్ చీఫ్ సీరియస్ అయ్యారు.అడిగే ప్రశ్నలకు సూటిగా మాత్రమే సమాధానాలు చెప్పాలని సోమేశ్ కుమార్ను ఘోష్ హెచ్చరించారు. 'కమిషన్ ముందు హాజరయ్యారు... డిబేట్కు రాలేదు అడిగిన ప్రశ్నకు స్ట్రెయిట్ ఆన్సర్ ఇవ్వాలి' అంటూ కమిషన్ చురకలంటించింది. సీఎస్గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమీషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్లోని కుల్గామ్లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్కౌంటర్లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ క్రమంలో ముష్కరులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారని ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. టెర్రరిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడినట్లు తెలిపింది. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని పేర్కొంది. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. కాగా, ఈ నెల ఆరంభంలో శ్రీనగర్లో జరిగిన ఎన్కౌంటర్లో ఓ ఉగ్రవాది చనిపోయాడు. అతడు గగన్గిర్, గందేర్బల్ ప్రాంతాల్లో సాధారణ పౌరులను హత్యలతోపాటు పలు ఉగ్ర దాడుల్లో పాల్గొన్నాడని అధికారులు వెల్లడించారు.

## సహజీవనం తప్పుడు విధానం : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ:** సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్కాస్ట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు
. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## అమిత్షా వ్యాఖ్యలకు నిరసనగా



**న్యూఢిల్లీ:** రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు.
అంబేద్కర్తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.
అంబేద్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.

## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్రెడ్డి స్పీకర్కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

'హరీశ్రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుందని శ్రీధర్బాబు అన్నారు.

బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు.
అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన
విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు.

## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం



న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్పుత్కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్



**హైదరాబాద్:** ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్పై కేసు నమోదు అయ్యింది.
ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్కుమార్ను,
చీఫ్ ఇంజినీర్ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.
ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷–లకెస్రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా–ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి.

అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్మాల్పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్సులో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

వేగుచుక్క

# ఇంజనీరింగ్" లో పెంచిన పరీక్ష ఫీజులు తగ్గించాలి.





**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్.**

**ఉస్మానియా యూనివర్శిటీ కళాశాల వద్ద ధర్నా.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:**

ఇంజనీరింగ్ విద్యార్థులకు పెంచిన పరీక్ష ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఇంజనీరింగ్ కళాశాలల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్ష ఫీజు తోపాటు ఫెయిల్ అయిన ప్రతి పేపర్ కు 1000 రూపాయలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా పరిశోధక విద్యార్థి, ఆర్ఎల్ మూర్తి హాజరై మాట్లాడారు. యూనివర్సిటీ యాజమాన్యం ప్రైవేటు విశ్వవిద్యాలయం మాదిరి ఫీజులు వసూలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఇదే విషయాన్ని యూనివర్సిటీ వి.సి, రిజిస్టర్, దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ కూడా పరిష్కారంచేయలేదని అన్నారు. తక్షణమే పరీక్ష తేదీని పొడిగించాలని కోరారు. అదేవిధంగా జేఎన్టీయూలో ఒక రకమైన నిర్ణయం ఉస్మానియాలో మరొక రకమైన నిర్ణయం వలన విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. పేద గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులు, ఫెయిల్ అయిన ప్రతి సబ్జెక్టుకి 1000 రూపాయలు కట్టాలని నిబంధన వలన పరీక్షలు రాయలేరని తెలిపారు. యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ నుండి మొదటగా ఇచ్చిన సర్క్యులర్ లో కేవలం ఎగ్జామ్ ఫీజు కట్టాలని ఇచ్చి తర్వాత మరొక సర్కులర్ లో ఎగ్జామ్ ఫీజు తో పాటు ప్రతి పేపరుకు 1000 రూపాయలు కట్టాలని ఇవ్వడం ఎందుకు అని ప్రశ్నించారు. అదేవిధంగా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ రివల్యూవేషన్ ఫలితాలు ఇవ్వకుండానే పరీక్ష ఫీజు కట్టించుకోవడం అంటే కేవలం డబ్బులు వసూలు చేయడం అవుతుందని అన్నారు. వెంటనే రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేయాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఉపాధ్యక్షులు అజేయ్, మణి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన నేవి స్పీడ్ బోటు 13 మంది మృతి




ముంబాయి:ముంబై దగ్గర అరేబియా సముద్రంలో జరిగిన పడవ ప్రమాదం జరిగింది. ఒక నేవీ స్పీడ్ బోట్ వేగంగి వచ్చి గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా దీవులకు పర్యాటకులతో వెళ్తున్న ఫెర్రీని ఢీకొట్టింది. దీంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఘటనలొఓ పదమూడు మంది మృతి చెందారు. నేవీ బోట్ లో ఐదుగురు వుండగా ఫెర్రీలో 110మంది ప్రయాణికులు వున్నారు. మృతుల్లో ముగ్గురు నేవి సిబ్బంది వున్నారు. 101 మందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. నేవీ బోటు మరమత్తుల అనంతరం పరీక్షలు చేస్తుండగా అదుపు తప్పినట్లు నేవీ ప్రకటించింది.

డవ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని మోదీ ?2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ?50,000 చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

నౌకా దళం, కోస్ట్ గార్డు సహాయక చర్యలు చేపట్టాయి. పదికొండు నేవి బోట్లు, మెరైన్ పోలీసుల మూడు బోట్లు బాధితులను రక్షించాయి.

## క్యాన్సర్ కు వ్యాక్సిన్...



మాస్కో:మారుతున్న జీవన శైలి.. ఉరుకుల పరుగుల జీవితం.. ఆహారంలో మార్పుల కారణంగా వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. కొత్త కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోంది.

ఒకప్పుడు ఇంటి పంట.. ఇంట్లో వండిన వంటను మాత్రమే తినేవారు. రసాయనాలు లేని పంటలు పండించేవారు. ఎలాంటి విషతుల్యం కాని పాలు తాగేవారు. నిల్వ చేయని మాంసం తినేవారు. దీంతో అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువగా వచ్చేవి. కానీ, మారుతున్న కాలంతో జీవన శైలిలోనూ మార్పులు వస్తున్నాయి. వ్యవసాయంలో రసాయనాల వినియోగం విపరీతంగా పెరిగింది. పాలను రసాయనాలతో నిల్వ చేస్తున్నారు. వాటినే మనం తాగుతున్నాం. ఇక మాసం కూడా ఫ్రీజ్ చేసి అమ్ముతున్నారు. ఇలా అన్ని ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయి. దీంతో దీర్ఘకాలిక వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. ఇందులో క్యాన్సర్ ఒకటి. ఇటీవలి కాలంలో క్యాన్సర్ వాధితులు గణనీయంగా పెరుగుతున్నారు. వ్యాధికి అత్యాధునిక వైద్యం అందు బాటులోకి వచ్చినా.. చాలా మంది వ్యాధితో మృతిచెందు తున్నారు. ఇందుకు కారణం.. వ్యాధిని తొలి దశలోనే గుర్తించకపోవడం. ఈ తరుణంలో వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. ఇందుకు రష్యా కేంద్రంగా మారింది. క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్‌ను రూపొందించింది. అంతేకాదు.. దీనిని దేశంలోని రోగులకు ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. ఎంఆర్ఎన్ఏ ఆధారితంగా రూపొందించిన ఈ వ్యాక్సిన్‌ను వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తరఫున రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ జనరల్ డైరెక్టర్ అంద్రే కప్రిన్ ప్రకటించారు.కరోనా నుంచి రక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న కొన్ని టీకాలు మెసెంజర్ఆర్ఎన్ఏ(ఎంఆర్ఎన్ఏ) పోగుల ఆధారంగా పనిచేస్తాయి. అవి కరోనా వైరస్‌ను గుర్తించేలా మానవ రోగ నిరోధక వ్యవస్థకు శిక్షణ ఇస్తాయి. అలాగే రష్యా తయారు చేసిన క్యాన్సర్ వ్యాక్సిన్ కూడా ఇదే తరహాలో పనిచేస్తుంది. ఆర్ఎన్ఏ(రిబో న్యూక్లియర్) అనేది ఒక పాలిమెరిక్ అణువు. ఇది జీవ కణజాలంలో చాలా జీవ సంబంధమైన విధులకు అవసరం. మెసెంజర్ ఆర్ఎన్ఏ పీస్‌ను వ్యాక్సిన్ ద్వారా శరీరంలోకి ప్రవేశపెడతారు. తద్వారా కణాను ఒక నిర్దిష్టమైన ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రేరేపిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ ఈ ప్రొటీన్‌ను గుర్తిస్తుంది. దానితో పోరాడడానికి ప్రతినిరోధకాలను ఉత్పత్తి చేస్తుంది. అంటే క్యాన్సర్ కణాలను గుర్తించి దాడిచేస్తుంది.వ్యాక్సిన్ తయారీలో ఏఐ పాత్ర కూడా ఉంది. పర్సనలైజ్డ్ వ్యాక్సిన్లను రూపొందించడానికి ఏఐ ఆధారిత న్యూరల్ నెట్వర్క్ గణనలు అవసరమైన సమయాన్ని తగ్గించలవని, ఈ ప్రక్రియ కేవలం గంటలోపే పూర్తి చేయగలదని ప్రకటించారు.

## జేపీసీలో ముగ్గురు ఏపీవాళ్లు



న్యూఢిల్లీ:దేశవ్యాప్తంగా ఇప్పుడు జమిలి ఫీవర్ నడుస్తోంది. ఏకకాలంలో సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలన్నదే జమిలి లక్ష్యం. ఇప్పటికే కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించింది దీనికి. పార్లమెంట్ ఉభయ సభల ముందుకు వచ్చింది జమిలి బిల్లు. అయితే ఈ బిల్లును ఆమోదించాలని భావిస్తున్న కేంద్రం సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. 21 మంది లోక్సభ ఎంపీలు, పదిమంది రాజ్యసభ ఎంపీలతో సహా మొత్తం 31 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. లోక్సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించి ఈ కమిటీ పరిశీలించనుంది. అయితే ఈ 31 మంది ఎంపీల్లో .. ముగ్గురు ఏపీకి చెందిన వారు ఉండడం విశేషం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ కమిటీకి పిపి చౌదరి చైర్మన్గా వ్యవహరించనున్నారు. కమిటీలో ఏపీకి చెందిన బిజెపి ఎంపి సీఎం రమేష్, టిడిపికి చెందిన హరీష్ బాలయోగి, జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరీలకు అవకాశం కల్పించారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ వాద్ర పేరును ప్రకటించారు. కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ కు సైతం అవకాశం ఇచ్చారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే కు సైతం చోటు దక్కింది.పిపి చౌదరి (చైర్మన్), డాక్టర్ సీఎం రమేష్, బన్సూరి స్వరాజ్, పురుషోత్తం భాయ్ రూపాల, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాల్ రామ్, బి.మహతాబ్, డాక్టర్ సంబిత్ పాత్ర, అనిల్ బాలుని, విష్ణు దత్ శర్మ, ప్రియాంక గాంధీ వాద్ర, మనీష్ తివారి, శుక్ దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కళ్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జిఎం హరీష్ బాలయోగి, సుప్రియ సూలే, డాక్టర్ శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే, చందన్ చౌహన్, వల్లభనేని బాలశౌరి సభ్యులుగా ప్రకటించారు. తదుపరి పార్లమెంటు సమావేశాల చివరి వారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ తమ రిపోర్టును సమర్పించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఒకే గురుకుల పాఠశాలలో ఆరుగురిని కాటేసిన పాము

### గురుకుల పాఠశాలల్లో ఆగని పాము కాట్లు

జగిత్యాల:పెద్దాపుర్ గురుకుల పాఠశాలలో ఉదయం మరో విద్యార్థి యశ్విత్ పాము కాటుకు గురయ్యాడు. వెంటనే విద్యార్థిని కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి సిబ్బంది తరలించారు. బుధవారం నాడు ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచింది. ఇద్దరు విద్యార్థులకు చికిత్స కొనసాగుతోంది. ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలో పడ్డారు. ఇదే పాఠశాలలో గతంలొఓ పాము ఆరుగురిని కాటేసింది. ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం

## చిరుత పులి కలకలం



గన్నవరం:గన్నవరం మండలం మెట్లపల్లి లో చిరుతపులి మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు తన పంట పొలం రక్షించేందుకు పందులకు ఉచ్చు పెట్టగా ఉచ్చులో చిక్కిన చిరుత పులి చనిపోయింది. రైతు ఉదయాన్నే పొలం వెళ్లి చూడగా ఉచ్చులో చిక్కి మృతి చెందిన చిరుత పులి కనిపించింది. దీంతో గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు.మెట్లపల్లి చుట్టుపక్కల అటవీ ప్రాంతంలో ఇంకా చిరుతపులులు ఉన్నాయేమో అంటూ గ్రామస్తులు చుట్టూ ప్రక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## జనం జేబులకు టోల్ చిల్లు



**నెల్లూరు:**ఆంధ్రప్రదేశ్‌లో టోల్ ఫీజులు జనం జేబులకు చిల్లు పెడుతున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి రావడంతో సింగల్ ఎంట్రీ ఫీజులను వసూలు చేస్తున్నారు. దీంతో జనంపై భారీగా భారం పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపె 65టోల్ గేట్లలో ఇదే రకమైన వసూళ్లు అమలవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ టోల్ ప్లాజాలలో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫాస్ట్ ట్యాగ్ వినియోగంతో జనానికి అప్పటికప్పుడు ఎంత కోత పడుతుందో తెలియకపోయినా టోల్ వసూళ్ల లెక్క బయటపడేసరికి జనం గగ్గోలు పెడుతున్నారు. ప్రతి టోల్ గేట్ వద్ద సింగల్ ఎంట్రీని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రిపెయిడ్ తరహాలో ఫాస్ట్ ట్యాగ్‌లను వినియోగిస్తుండటంతో టోల్ ఫీజు ఎంత వసూలు చేస్తున్నారో వాహనాలకు అప్పటికప్పుడు తెలియడం లేదు.గత కొన్ని వారాలుగా ఒక రోజులో ఎన్నిసార్లు జాతీయ రహదారుల మీదుగా టోల్ ప్లాజాలను క్రాస్? చేస్తే అన్నిసార్లూ విడివిడిగా టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తోంది. విజయవాడ-గుంటూరు మధ్య జాతీయ రహదారిపై పెదకాకాని- కాజా వద్ద ఉన్న టోల్ ప్లాజాలో ఒక్కసారి ప్రయాణిస్తే రూ.160 ఛార్జీ వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో 24గంటల్లోపు అందులో సగమే వసూలు చేసేవారు.బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో నిర్మించిన జాతీయ రహదారుల గడువు ముగియడంతో కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో అయా రహదారులపై వాహనం ఎన్నిసార్లు ప్రయాణిస్తే అన్నిసార్లు టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తోంది. రాష్ట్రంలోని 65 టోల్ ప్లాజాలల్లో ఇదే పరిస్థితి ఉంది. వీటి నిర్మాణం, బీవోటీ గడువు ముగియడంతో అక్టోబరు నుంచి కొత్త నిబంధలన ప్రకారం టోల్ వసూలు చేస్తున్నారు.సెప్టెంబరు నెల వరకు జాతీయ రహదారులపై ప్రయాణించే కార్లకు ఒకవైపు ప్రయాణానికి రూ. 160 తిరుగు ప్రయాణంలో రూ.80 చెల్లిస్తే సరిపోయేది. 24 గంటల వ్యవధిలో ఆ కారు ప్రత్యేకంగా టోల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. అక్టోబరు నుంచి అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లూ మొదటి వైపు ప్రయాణానికి ఒకవైపు పూర్తి ఫీజుతో పాటు రెండోసారి సగం ఫీజు చొప్పున వసూలు చేస్తున్నారు.విజయవాడ-గుంటూరు మధ్య నిత్యం వేల సంఖ్యలో ఉద్యోగులు వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. తాజా నిబంధనతో వారిపై టోల్ రూపంలో తీవ్ర భారం పడుతోంది. టోల్ ఫీజుల మార్పులు గురించి ఎలాంటి ప్రకటన విడుదల చేయకుండా ఫాస్టాగ్‌లో వసూలు చేయడ ంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్రజల నుంచి అడ్డగోలుగా టోల్ ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడుతు న్నారు .ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయ రహదారులపై మొత్తం 69 టోల్ ప్లాజాలు ఉన్నాయి. 65 టోల్ ప్లాజాల్లో కొత్త నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేస్తున్నారు. విజయ వాడ-హైదరాబాద్

మార్గంలోని తీసర

టోల్ ప్లాజాను కొద్ది కాలం క్రితమే జిఎంఆర్ నిర్మాణం చేపట్టింది. నెల్లూరు-చెన్నై హైవేలో ఉన్న వెంకటాచలం, బూదరం, సూళ్లూరుపేట కలిపి మొత్తం 4 చోట్ల మాత్రమే పాత విధానంలో వాహనాలకు టోల్ వసూలు చేస్తున్నట్టు ఎన్‌హెచ్ అది , కారులు చెబుతున్నారు.నాలుగు టోల్ ప్లాజా ల్లో 24 గంటల్లోపు ఎన్ని సార్లు రాకపోకలు సాగించినా.. ఒకసారి పూర్తిఫీజు, రెండోసారి సగం ఫీజు మాత్రమే తీసుకుంటారు.

## కరిగిపోతున్న అంబానీ, ఆదానీల ఆదాయం...

భారత కుబేరుల సంపద సన్నగిల్లుతోంది. అంబానీ, అదానీల నికర సంపదలో డౌన్‌ఫాల్ మొదలయ్యింది. కొంతకాలంగా భారత స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతుండగా? దిగ్గజ కంపెనీలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ స్టాక్స్ పెద్ద మొత్తంలో పడిపోతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజ పారిశ్రామిక వేత్తల నికర సంపద భారీగా తగ్గుతోంది. భారతదేశంలో అత్యంత సంపన్నుల జాబితాలో అగ్ర స్థానంలో నిలవడమే గాక, ఆసియాలోనే ధనికులుగా గుర్తింపు పొందినవారు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ. కొద్ది నెలల క్రితం నికర ఆదాయం భారీగా పెరిగిన వీరు, ఇప్పుడు మాత్రం బ్లూమ్ బర్గ్ 100 బిలియన్ డాలర్ల క్లబ్ లో చోటు దక్కించుకోలేకపోయారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద విషయంలోనూ ఇద్దరూ సవాళ్లు ఎదుర్కోవడం వల్లే ఈ క్లబ్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని తాజాగా విడుదలైన 'బ్లూమ్‌బర్గ్' నివేదిక పేర్కొంది.అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. ఇప్పుడు, ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్-10లో ఇద్దరిలో ఏ ఒక్కరూ లేకపోవడం గమనార్హం. సెప్టెంబరు 2022లో గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే రెండవ అత్యంత సంపన్న వ్యక్తిగా ఉండగా.. ఇప్పుడు 19వ స్థానానికి పడిపోయారు. ముఖేష్ అంబానీ 17వ స్థానానికి పరిమితమయ్యారు. తాజాగా.. ఇద్దరి సంపద 100 బిలియన్ డాలర్ల మార్క్ దిగువకు చేరినట్లు బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది.జులైలో, తన కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి సమయంలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారత కరెన్సీలో ఇది రూ. 10.25 లక్షల కోట్లు. అదే సమయంలో అంబానీ కుమారుడు వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి. ఇక, కేసులతో కొత్త చిక్కులు ఎదుర్కుంటున్నఅదానీ కూడా డౌన్‌ఫాల్‌ను ఎదుర్కుంటున్నారు.సౌరశక్తి సరఫరా ఒప్పందాలు పొందడం కోసం భారతీయ అధికారులకు ముడుపులు ఇచ్చిన వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకోగా.. అమెరికాలో ఆరోపణలు, కేసులు.. అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా అదాని సంపద 100 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. బ్లూమ్ బర్గ్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం ముకేశ్ అంబానీ సంపద 96.3 బిలియన్ డాలర్లు కాగా? గౌతం అదానీ సంపద 80.8 బిలయన్ డాలర్లుగా ఉంది.ఇక, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలోని ప్రధాన వ్యాపారాలైన రిటైల్, ఇంధన రంగాలు ఇటీవల మెరుగైన పనితీరు కనబర్చకపోవడమే ముఖేష్ అంబాని పరిస్థితికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. చమురు, రసాయన విభాగంలో డిమాండ్ తగ్గడం, రిటైల్ వినియోగదారుల వ్యయాలు తగ్గడం, చైనా ఎగుమతుల నుంచి పోటీ వంటివి అంబాని సంపదకు ఎసరు పెట్టాయి. ఈ క్రమంలో, కంపెనీకి పెరుగుతున్న అప్పులపైనా ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తుండగా.. రిలయన్స్ షేర్లు తగ్గుతూ వచ్చింది. అలాగే, ఇటీవల మీడియా, ఏఐ కంప్యూటింగ్‌లో ఆధిపత్యం కోసం అంబానీ పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం కూడా సంపద డౌన్‌ఫాల్‌కు కారణమయ్యింది.మరోవైపు, గౌతమ్ అదానీ సంపద గత కొన్నేళ్లుగా తీవ్ర హెచ్చుతగ్గులకు గురవుతోంది.

# పర్యావరణ పరిరక్షణలో జిల్లా ముందంజలో ఉంది.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, డిసెంబర్ 19:







పర్యావరణ పరిరక్షణలో ఎప్పుడు జిల్లా ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలవిద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు. ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, ప్రభుత్వ హై స్కూల్ హెడ్ మాస్టర్ పర్యావరణ ఉపన్యాసాలు విద్యార్థులను చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమా నికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థా పకులు లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూ ప్రొఫెసర్ కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు.

## - గట్టు సత్యనారాయణకు ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ (ఐఎస్ఎస్- న్యూఢిల్లీ) ఎంపిక.

వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:

విద్యా -పరిశోధన రంగాల్లో విశేషంగా కృషి చేస్తున్నందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ కు చెందిన ఎమిరిటస్ ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ "ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ " (ఐఎస్ఎస్-న్యూఢిల్లీ)వారిచే "లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు"కు ఎంపికయ్యారు. ఈ మేరకు ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు మైత్రేయి చౌదరి అవార్డుకు ఎంపిక చేసిన లేఖను ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణకు పంపించారు. ఈనెల 22, 23 , 24 తేదీల్లో గురుగ్రామ్ లోని బిఎంయు ముంజాల్ యూనివర్సిటీలో జరగనున్న 49వ ఆల్ ఇండియా సోషియాలజికల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డును ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణకు బహుకరించనున్నారు. ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ ఓయూలో విద్యా, పరిశోధనా, పరిపాలన రంగాల్లో సుమారు 35 సంవత్సరాల పాటు పనిచేశారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంటులో యుజిసి నుంచి ఎమిరిటస్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు ఆయన 10 రీసెర్చ్ బుక్స్ ను పబ్లిష్ చేశారు. ఇందులో ఐదు బుక్స్ కు తానే రచయితగా ఉండగా, మరో రెండు బుక్స్ కు ఎడిటర్ గా, మరో మూడు బుక్స్ కు సహ ఎడిటర్ గా ఉన్నారు. యుజిసి, ఐసిఎస్ఎస్ఆర్ మొదలైన సంస్థల నుంచి పలు మేజర్, మైనర్ రీసర్చ్ ప్రాజెక్టులను పూర్తి చేశారు.

**గట్టు పర్యవేక్షణలో పలువురు విద్యార్థులు పిహెచ్డిలు పూర్తి.**

ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ పర్యవేక్షణలో 12 మంది పరిశోధక విద్యార్థులు పిహెచ్డిలను పూర్తి చేశారు. మరో 9 మంది ఎంఫిల్ కోర్సులను పూర్తి చేశారు.



"వ్యవసాయ సంక్షోభం, సామాజిక ఉద్యమాలు, గ్రామీణాభివృద్ధి, విద్యారంగం -సమస్యలు, అభివృద్ధి ప్రాజెక్టులు- నిర్వాసితుల సమస్యలు, జెండర్ స్టడీస్, గాంధీజీ, అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, శ్రీ నారాయణ గురు తాత్విక చింతనలు " మొదలైన అంశాలపై ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ పరిశోధన పత్రాలు, రీసెర్చ్ బుక్స్ ఉన్నాయి. అంతే కాకుండా ఈ అంశాలపై దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో ఆహ్వానం మేరకు ప్రసంగాలు కూడా చేస్తున్నారు.

**పలు కమిటీలో సభ్యులుగా విధులు.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ కాలేజీ సర్వీస్ కమిషన్ మెంబర్ గా, మినిమమ్ వేజ్ బోర్డు, సైనిక్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ గా కూడా పనిచేశారు. ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ గా కూడా ఐదు సంవత్సరాల పాటు పని చేశారు. ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ జర్నల్ సోషియాలజికల్ బులిటెన్ ఎడిట్టోరియల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా పనిచేశారు. ఐసిఎస్ఎస్ఆర్ ఎమినెంట్ సోషల్ సైంటిస్ట్ కొలీజియం మెంబర్ గా, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషియాలజీ( యు ఎస్ ఏ) మెంబర్గా కూడా పని చేశారు. ఇంటర్నేషనల్ సోషలాజికల్ అసోసియేషన్ మెంబర్గా ప్రస్తుతం ఉన్నారు. స్పెయిన్, జర్మనీ, చైనా, థాయిలాండ్, స్వీడన్, ఫ్రాన్స్, సౌత్ ఆఫ్రికా, కెన్యా, కెనడా, యు ఎస్ ఏ, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు పర్యటించి అంతర్జాతీయ సదస్సులలో రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్ చేయడంతో పాటు పలు సెషన్స్ కు ఆయన అధ్యక్షత వహించారు. అలాగే ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఓయూ సెంటర్ ఫర్ ఇండియన్ ఓషన్ స్టడీస్ డైరెక్టర్ గా, ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఓయూ సోషియాలజీ డిపార్ట్ మెంట్ కు హెడ్ గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ గా, యూజీసీ సాప్-డిఆర్ఎస్ కోఆర్డినేటర్ గా కూడా పనిచేశారు.

# సమాజ మార్పులో భాగస్వామ్యం కావాలి.

**ఆచార్య చింతకింది ఖాసీం.**
**టియులో తెలుగు విభాగం,**
**భారతీయ భాష సంరక్షక కేంద్రం**
**ఆధ్వర్యంలో పునఃశ్చరణ తరగతులు.**



వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, డిసెంబర్ 19:

తెలుగు అధ్యాపకులు సమాజ మార్పులో భాగస్వామ్యం కావాలని ఆచార్య చింతకింది ఖాసీం అన్నారు. తెలంగాణ విశ్వావిద్యాలయం తెలుగు శాఖ మరియు దక్షిణ ప్రాంతీయ బాషా కేంద్రం, భారతీయ భాషా సంస్థ నిర్వహనలో జరుగుతున్న తెలుగు అధ్యాపకుల ఓరియెంటెషన్ కార్యక్రమంలో రెండవ రోజైన గురువారం మొదటగా నిఘంటు నిర్మాణ మెలకువలు అనే అంశంపై ఆచార్య యద్దనపూడి రెడ్డి శ్యామల మాట్లాడారు. పదాలను నిర్మించడంలో ఆరోపాల ఎంపిక జాగ్రత్తగా చేసుకోవాలని, ప్రతి విద్యార్థి దగ్గర నిఘంటువులు ఉండాలని నొక్కి చెప్పారు. నిఘంటువుల అధ్యయనం లేని చదువులు హృదయానికి దగ్గర అవ్వవని చాలా విపులంగా వివరించారు. రెండవ సమావేశంలో ఆచార్య చింతకింది ఖాసీం

తెలుగు భాషలోని ఉద్యమాల నిర్దిష్ట స్వరూప స్వభావాలను, అక్షర నిర్మాణ క్రమ వికాస దశలను, కవులుగా ఉన్నవారు బావుకులుగా మారిన విధం కళ్ళకు కట్టినట్లు చెప్పి, నూతనంగా అధ్యయనం, అధ్యాపనలు ఉండాలన్నారు. గుంటూరు లక్ష్మి నరసయ్య తెలుగు కవిత్వ శిల్ప సౌందర్యం, మనో వైజ్ఞానిక తాత్వికత, ఆంగ్ల సాహిత్య ప్రభావం గురించిన లోతైన విశ్లేషణతో పాల్గొన్న అందరిని రంజింపచేశారు. ఆచార్య కరిమిండ్ల లావణ్య తెలుగు వ్యాస పరిణామ దశలను, పరిశీలన దశలను కులంకషంగా, అందరూ చిన్న వ్యాసాలతో పాటు పెద్ద పెద్ద వ్యాసాలు వైజ్ఞానిక వ్యాసాలు రాసి పేరు తెచ్చుకోవాలని, తెలుగు భాషను ప్రేమతో చెప్పాలని సదస్యులకు వివరించారు. ఈ సదస్సులో పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే.

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.





వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 19

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో, వడ్యాట్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ గురువారం పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన నివేశన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

**జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు.

డైట్ చార్జీలను 40శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం ఇటీవలే అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీవో తిరుమల, తహసిల్దార్ సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ధరణి అనే దరిద్రం పోయింది.

## - సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి.

వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 19:



రాష్ట్రంలో ధరణి అనే దరిద్రం పోయిందని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. రైతులు ధరణి పోర్టల్ తో చాలా ఇబ్బంది పడ్డారని, భూములు వున్నా పాస్ బుక్ లు రాక పరేషాన్ అయ్యారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి ని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పామని, మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఏడాది కాలంగా రైతులతో మేధావులతో రెవెన్యూ అధికారులతో చర్చించి భూ భారతిని తీసుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అసెంబ్లీలో కొత్త ఆర్ వో ఆర్ చట్టం ప్రవేశ పెట్టినందుకు సంతోషంగా వుందని అన్నారు. యావత్ తెలంగాణ రైతాంగం పక్షాన, కిసాన్ కాంగ్రెస్ తరుపున సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల కు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన.

## - పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్.

వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, డిసెంబర్ 19:



నగరంలోని నాందేవ్ వాడ బిసి బాలుర సంక్షేమ వసతి గృహంలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రవాణా శాఖ, రక్షణ శాఖ సంయుక్త సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్, బిసి సంక్షేమ శాఖ అధికారి స్రవంతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ నరసయ్య, ఐడార్ జిల్లా మేనేజర్ శ్రీ వర్షా హాజరయ్యారు. విద్యార్థులకు రోడ్డు భద్రత పై అనేక సూచనలు, సలహాలు మౌఖికంగా, వీడియోల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు రాజు, బాల కృష్ణ పాల్గొన్నారు.

# ఎడ్ల బండిపై అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు.

## - రైతుల రుణ మాఫీ చేయాలని వినూత్న నిరసన.



వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, డిసెంబర్ 19:

రైతులకు రుణమాఫీ కానీ వారికి వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు భరోసా, రైతు బీమా అమలు చేయాల డిమాండ్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు గురువారం. ఎడ్ల బండి పై అసెంబ్లీకి వచ్చారు. ప్లే కార్డులను ప్రదర్శిస్తూ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తదితరులు ఉన్నారు.

